నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | మే 2, 2024 | www.navatelangana.com

సైబర్ నేరాల కట్టడిపై అవగాహన


సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

సైబర్ నేరాలు ఏ విధంగా అరికట్టాలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలు పై అవగాహనా సదస్సు నిర్వహించినట్టు కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డి సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రవన్, ఎస్సై స్రవంతి, లు మాట్లాడుతూ అమ్మాయిలు ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. సమస్యలు వచ్చినప్పుడు ఏ విధంగా పరిష్కరించుకోవాలో వివరించారు. ఆకతాయిలు వేధిస్తే, మరెక్కడైనా వేధింపులకు గురవుతే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పీజేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే విజయ్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రేడ్ తగ్గిందని
పదోతరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-నవీపేట్

పదోతరగతి ఫలితాల్లో గ్రేడ్ పాయింట్లు తక్కువగా వచ్చిందని మనస్తాపంతో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన మండలంలోని మహంతం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు హరిచరణ్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదివాడు. మంగళవారం విడుదలైన ఫలితాలలో 8.3 జీపీఏ రాగా తక్కువగా వచ్చిందనే మనస్థాపానికి గురైయ్యాడు. పొలంలోకి వెళ్లి కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా గమనించిన స్థానికులు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.


ధాన్యంను తూకం వేస్తున్న దృశ్యం

దళారులను మించిన
దోపిడీ

- కొనుగోలు సెంటర్‌లు, రైస్‌మిల్లర్లు కుమ్మక్కు
- తూకం వేసిన తర్వాత వెయిట్ లాస్ పేరిట
- రెండు కిలోల అదనపు కాంటా



నవతెలంగాణ-రామారెడ్డి

దళారులను నమ్మి పంట విక్రయించుకోవద్దని రైతులకు పాలకులు, అధికారులు పదే పదే సూచనలిస్తుంటారు. కానీ తాజాగా కొనసాగుతున్న ధాన్యం సేకరణలో దళారులను మించిన దోపిడీ కొనసాగుతోంది. అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు సెంటర్‌లలో అనేక అక్రమాలు చోటుచేసుకుంటు న్నాయి. అంతిమంగా రైతు తీవ్రంగా నష్టపోతు న్నాడు. కొనుగోలు సెంటర్‌లు, రైస్‌మిల్లర్ల కుమ్మక్కై రైతులను నిలువునా ముంచుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఇదే తంతు జరుగుతున్నా.. చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకాడతుండటం గమనార్హం.

ఆరుగాలం కష్టించి పండించిన పంట దళారులకు, వ్యాపారులకు విక్రయిస్తే దోచుకుంటారేమోనని అమాయక రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందుదామంటే, ఇక్కడ కూడా రైతులపై తరుగు పేరుతో కొనుగోలుదారులు, రైస్‌మిల్లర్లు కుమ్మక్కై రైతులను నిండా ముంచుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 కేజీల వరి ధాన్యం బ్యాగులో 40 కేజీల వరి ధాన్యంతో పాటు ఖాళీ గోనెసంచి బరువును మాత్రమే తూకం వేసి తీసుకోవాలి. రైతులు ధాన్యాన్ని శుద్ధిచేస్తలేరని కారణంతో క్వింటాలకు దాదాపు 4 నుంచి 5 కిలోల వరి ధాన్యాన్ని దోచేస్తున్నారు.

రైతులకు అండగా నిలబడవలసిన రైతు సంఘాలు కార్యాచరణ ప్రకటించకపోవడం రైతులకు తీవ్ర నిరాశ ఎదురవుతుంది. ఏకంగా జిల్లాలో ప్రజాప్రతినిధి సోదరుడు కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే పనిచేయాలని అధికారులకు హుకుం జారీ చేయటం, అధికారి రైతుల ముందే జారీ చేసిన హుకుంను వెల్లడించడంతో తరుగు దోపిడీ ఏ మేరకు జరుగుతుందో అర్థమవుతుంది.

మాచారెడ్డి సొసైటీ పరిధిలో కొనుగోలు చేస్తున్న మండల గ్రామాలైన గొడుగు మర్రితండా, జగదాంబతండాతోపాటు ఆయా గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో 42.300 కిలోల నుంచి 42.500 కిలోల వరకు తూకం వేస్తూ రైతులను దళారుల ముసుగులో దోచేస్తున్నారు.

రైస్‌మిల్ చేరేలోగా వెయిట్‌లాస్ అవుతుంది

రైతులు జల్లి పట్టకపోవడంతో 42.300 గ్రాముల వరకు తూకం వేస్తున్నాము. తూకం వేసిన లారీలు లేటు రావడంతో ఒక కిలో తరుగు, రైస్‌మిల్‌కు వెళ్లేసరికి మరో కిలో తరుగు పోయి, బరువు తగ్గుతుండడంతో 42 ఆపై తూకం వేస్తున్నాము.

చంద్రారెడ్డి. మాచారెడ్డి సొసైటీ సీఈఓ.

డయగ్నోస్టిక్ సెంటర్‌లో
మహిళా ఐపీఎస్ ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

డయగ్నోస్టిక్ స్కానింగ్ సెంటర్‌లలో మహిళా ఐపీఎస్ ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్టు సమాచారం. పలు ఆరోపణలు రావడంతో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మహిళ ఐపీఎస్ అధికారి ద్వారా దాడులు నిర్వహించి ముమ్మరంగా తనిఖీలు చేయిస్తున్నారు. అట్టి మహిళా ఐపీఎస్ ద్వారా ఎంక్వయిరీ (విచారణ) నిర్వహిస్తున్నారు. ఎక్కడనైనా డయాగ్నోస్టిక్స్ స్కానింగ్ సెంటర్లలో ఎవరైనా అమ్మాయిల ఫోటోలు తీయడం లేదా అమ్మాయిలతో తప్పుగా ప్రవర్తించడం లేదా అమ్మాయిలను బెదిరించడం ఏమన్నా ఘటనలు జరుగుతున్నాయా అనే కోణంలో విచారణ చేపడుతున్నట్టు సమాచారం. అదే విధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా అనే కోణంలో సైతం ఆరా తీస్తున్నట్టు సమాచారం.

మేడే స్ఫూర్తితో..
కార్మిక హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

- మతోన్మాద మూకల నుండి రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

'బానిసత్వ విముక్తి కై చికాగో మహానగరంలోనీ హే మార్కెట్ వద్ద కార్మికుల నెత్తుటితో ఎత్తిన ఎర్రజెండా ప్రపంచ నలుమూలల వ్యాపించి కార్మిక శక్తిగా మారింది. కార్మికుల ఐక్యతకు, హక్కుల సాధనకు, మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దామని' సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద మున్సిపల్ కార్యాలయం వద్దా పలుచోట్ల జెండా ఆవిష్కరణ చేపటాటరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల హక్కులకు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు , కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల పర్మనెంట్ కై , ఆటో , ముఠా , బిల్డింగ్ , హాకర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు కై సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

కార్మికులను వ్యతిరేక విధానాలు అవలంబించే ఏ ప్రభుత్వం అయినా కాలగర్భంలో కలిసిపోతుందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం, ఓటిలు , బోనస్, పెయిడ్ హాలిడేస్, ఎర్న్ లీవ్స్ , వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలని డిమాండ్ చేశారు, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని, కార్మిక హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అధిక ధరల నియంత్ర చట్టం తీసుకువచ్చి ప్రజలను రక్షించాలని, పంచాయతీ కార్మికుల పెండింగ్ ఏరియర్స్, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మతోన్మాద మూకల నుంచి రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలి పిలపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేటీకరణ విధానాలను వ్యతిరేకించా లని, లౌకిక వాద ప్రజా స్వామ్యాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో లౌకికవాద పార్టీలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

మేడే కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈవీఎల్ నారాయణ, సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు, జిల్లా కోశాధికారి పి స్వర్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రాజ్, సందీప సుమలత, గిరిజ, భూమయ్య, మెడికల్ రిప్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల
అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

నవతెలంగాణ-సదాశివనగర్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, తాడువాయి, లింగంపేట్, రామారెడ్డి అన్ని మండలాల ఎస్సి విభాగం మండల అధ్యక్షులు, ఎస్సీ విభాగం గ్రామ అధ్యక్షులతో మండల కేంద్రంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని దళితులకు న్యాయం జరగాలన్నా పేదోడి సొంతింటి కల నెరవేరాలన్న నిరుపేదల బతుకులు మారాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏ విధంగా అయితే అత్యధిక మెజారిటీతో గెలిపించు కున్నాము అదేవిధంగా జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కారు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గంలోని దళిత కుటుంబాల సోదర సోదరీమణులకు విజ్ఞప్తి చేశారు. గతంలో బిజెపి వాగ్దానాలు ఇచ్చి నెరవేర్చనటువంటి మోసపూరిత మాటలను గుర్తు చేయాలన్నారు. మళ్లీ బిజెపి గెలిస్తే రాజ్యాంగం మారుస్తామని మను స్మృతిని రాజ్యాంగం స్థానంలో అమలు చేస్తామని దళితులపై దాడులు చేస్తామని కుట్రపూరితంగా అహంకారంతో నియంతల మాట్లాడుతున్న బిజెపి నాయకుల మాటలను దళిత నాయకులు ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు.

మదన్ మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు అండగా ఉంటానని అభ్యున్నతికి తోడ్పడుతానని మీ కుటుంబాల్లో ఏ ఆపద ఉన్న నేను ముందుంటానని అన్నారు. మదన్మోహన్ అంటే బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే నాయకుడు అని గుర్తు చేశారు. సమావేశం అనంతరం మదన్‌మోహన్‌కు దళిత కాంగ్రెస్ నాయకులంతా కలిసి శాలువాతో సత్కరించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.


సదాశివనగర్: ర్యాలీకి బయలు దేరుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల మీదిగా బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బైక్ ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ ఎంపిగా సురేష్ షట్కర్ గెలిపించాలని ర్యాలీ నిర్వహించారు. మహిళలు ఆయనకు స్వాగతం పలికి తిలకం పెట్టారు. కుప్రియల్, మర్కల్, తిర్మన్ పల్లి, తిర్మన్ పల్లి తండాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కుమ్మరి రాజయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్, ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు సంపత్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బారిగా పాల్గొన్నారు .

ప్రజలు వడదెబ్బకు గురికాకుండా
అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో రోజురోజుకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండలో బయటకు వెళ్ళరాదన్నారు. ప్రయాణాలు తెల్లవారుజామున వెళ్లేలా ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టోపీ లేదా తలపాగా ధరించాలని, గొడుగులు సైతం తీసుకెళ్లాలన్నారు. వృద్ధులు, చిన్నారులు నీడపట్టునే ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజు బాగా నీరు తాగుతుండాలన్నారు. నలుపు, ముదురు రంగు దుస్తులు ధరించవద్దని తెలిపారు. బయటికి వెళ్లేటప్పుడు తప్పక వాటర్ బాటిల్ తీసుకెళ్లాలని సూచించారు. మజ్జిగ, కొబ్బరి బొండాలు, ఓఆర్ఎస్ ద్రవం, నిమ్మరసం వంటివి తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమన్నారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొని ఉండాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే గాక తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని కలెక్టర్ సూచించారు.

సర్వం సన్నద్ధం

- ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సిద్ధం
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- వీ.సీ ద్వారా ఏర్పాట్లను సమీక్షించిన సీ.ఈ.ఓ




వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వికాస్ రాజ్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంటు ఎన్నికల పోలింగ్, కౌంటింగ్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాల కల్పన, పోస్టల్ బ్యాలెట్ కోసం చేపట్టిన చర్యలు, ఓట్ ఫ్రమ్ హెూమ్, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, ఈవీఎం ల ర్యాండమైజేషన్, వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలింపు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్న భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలతో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద చేసిన ఏర్పాట్లు, సువిధ ద్వారా అనుమతుల జారీ, సీ-విజిల్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడం తదితర అంశాలపై ఒక్కో జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల సన్నద్ధత గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. 29 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడంతో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులందరికీ గుర్తులు కేటాయించామన్నారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కోసం రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉందని, ఈ మేరకు బుధవారం వెయ్యి బీయూలు ఈవీఎం గోడౌన్ కు చేరుకున్నాయని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందంచే వాటి ఎఫ్.ఎల్.సీ జరిపిస్తున్నామని, ర్యాండమైజేషన్ అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ నియోజకవర్గ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. కాగా, ఓటరు సమాచార స్లిప్పులతో పాటు ఓటరు గైడ్, సి-విజిల్ కరపత్రాన్ని సైతం సిబ్బందిచే ఇంటింటికి తిరిగి పంపిణీ చేయిస్తున్నామని అన్నారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరుపుతున్నామని, నిర్ణీత గడువులోపు పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యంగ ఓటర్లు ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ ద్వారా ప్రయోగాత్మకంగా శిక్షణ ఇప్పించామని, పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ ఓటు సేకరించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీ.ఓలు, ఏపీఓలు, ఓపీఓలకు కూడా రెండవ విడత శిక్షణ కొనసాగుతోందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించేలా చర్యలు తీసుకున్నామని సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలిస్తూ వెంటదివెంట అనుమతులు జారీ చేస్తున్నామని, సీ-విజిల్ ఫిర్యాదులతో పాటు జిల్లా స్థాయిలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ కు 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సకాలంలో స్పందిస్తూ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలను నివారించేందుకు 22 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు రూ. 50.89 లక్షల నగదు, మరో రూ. 28 లక్షల విలువ చేసే ఆభరణాలను సీజ్ చేయడం జరిగిందని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

- టీఎస్ఎన్‌పీడీసీఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ ఆర్.రవీందర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వేసవిలో విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందజేయాలని టిఎస్ ఎన్పిడిసిఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ ఆర్.రవీందర్ అన్నారు. వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదా రులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని బుధవారం నిజామాబాద్ జిల్లాలోని 33/11 కేవీ కమ్మరపల్లి, ఆర్మూర్ సబ్ స్టేషన్లను నోడల్ ఆఫీసర్ బి.అశోక్, సిజిఎం, టిస్-ఎస్‌పిడిసి ఎల్‌వరంగల్ తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎస్ ఈ ఆర్ రవీందర్ మాట్లాడుతూ వినియోగ దారులకు నిరంతర విద్యుత్ కోసం చేసిన పనులపై ఆరా తీశారు. ఈ సబ్ స్టేషన్ల కింద ఉన్న కమ్మరపల్లి, నాగపూర్, ఆర్మూర్ గృహ, వాణిజ్య, వ్యవసాయ, ఇతర వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా, ఓవర్ లోడ్ సమస్యల గురించి ఆరా తీశారు.

వినియోగదారులకు లో వోల్టేజ్ ప్రాబ్లం రాకుండా నిరంతర విద్యుత్ అందచేయాలని అలాగే ఆర్మూర్ సబ్ స్టేషన్‌లో వ్యవసాయ వినియోగదారులకు అదనపు బ్రేకర్, లైన్లో కంట్రోల్ ఏబి స్విచ్ లు ఏర్పాటు చేయాలని, వాటి వల్ల లైన్లో ఏమైనా బ్రేక్ డౌన్ జరిగినప్పుడు త్వరగా గుర్తించడమే కాకుండా వినియోగదా రులకు తక్కువ సమయంలో విద్యుత్‌ను పునరుద్ధరించవచ్చునని తెలిపారు. సమస్త విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి వినియోగదారులకు నిరంతర సేవలు అందించాలని ఎట్టి పరిస్థితుల్లో, విద్యుత్ సరఫరాల అంతరాయం రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్.హరిచంద్, ఏడిఈ జె. శ్రీధర్, ఏఈలు బాలరాజు, మనీషా, ఆశ్రిత, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న పర్యవేక్షక ఇంజనీర్ రవీందర్

కార్మికులతో మేడే రోజు పనులు

నవతెలంగాణ- డిచ్‌పల్లి



కార్మికుల దినోత్సవం మేడే రోజు కూడా కొందరు కాంట్రాక్టర్లు కార్మికులతో వేకువజామున నుండి సాయంత్రం వరకు పనులను చేయించారు. మేడేకు కార్మికులకు సెలవులు ఇవ్వకుండా వారితోనే వెట్టిచాకిరీ చేయించారు. మేడే రోజు పని చేయొద్దని ఉన్న బలవంతంగా చేయిస్తారని వారు అవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ఎన్ని ఉన్నా అమలుకు నోచుకోవడం లేదని వారన్నారు. ఇలాంటి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

గొల్లపల్లి వీడీసీ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి


కాంగ్రెస్‌లో చేరిన్న నాయకులు

మండలంలోని గొల్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని వారందరికీ సూచించారు. కార్యక్రమంలో మేకల నారాయణ, పెద్దోళ్ళ రవి, మచ్చ రాజేందర్, కొనకల శ్రీనివాస్, చిన్నానడిపి రాజన్న, మారం మురళీకృష్ణ, కొనకల్లో సూర్యం, గూడాల ప్రసాద్, రాగం నడిపి రాజన్న, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


ఆర్మూర్: జెండా ఎగురవేస్తున్న రైతు సంఘం నాయకులు


ధర్పల్లి: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..


జక్రాన్‌పల్లి: జెండా ఎగుర వేస్తున్న లైన్‌మెన్లు


మెండోరా: సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

మేడే అమరవీరుల స్ఫూర్తితో

కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

- ఘనంగా 138వ మే డే వేడుకలు.. ఊరువాడ ఎర్రజెండ రెపరెపలు

నవతెలంగాణ-విలేకరులు

మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని కార్మికసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. 138వ మేడే సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ఎర్రజెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చికాగో నగరంలో ఎనిమిది గంటల పనికోసం జరిగిన ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో అనేక మంది కార్మికులు చనిపోయారని తెలిపారు. చనిపోయిన కార్మికుని చొక్కానే ఎర్రజెండగాచేసి ఎగురవేశారని అన్నారు. నాటినుండి ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు మేడేను నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికులకు ఇబ్బందులు గురి చేస్తున్నాయని అన్నారు. నాలుగు కోడ్లను తెచ్చి 12 గంటలపని చేయిస్తున్నారని, కనీస వేతనం ఇవ్వడంలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం చట్టం తేవాలని కోరారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా చట్టాలను తీసుకువస్తున్నారని, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారని, సంపదను కొద్ది మంది చేతుల్లో పెడుతూ లక్షల కోట్లు రుణ మాఫీ చేశారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ పద్ధతి రద్దుచేసి ఫర్మినెంట్ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.


బోధన్:జెండా ఎగురవేస్తున్న సిఐటియు నాయకులు



ఆర్మూర్: ఏఐటీయుసి ఆధ్వర్యంలో...


కమ్మర్‌పల్లి: మేడేలో పాల్గొన్న సిపిఐఎంఎల్ నాయకులు


నిజామాబాద్: నవతెలంగాణ కార్యలయంలో


కోటగిరి: సిపియం ఆధ్వర్యంలో..


ఎడపల్లిలో..


ముప్కాల్‌లో..


నవీపేట్: మేడేలో సిపియం నాయకులు


బాల్కొండ: విద్యుత్ కార్మికులు


మాక్లూర్: జెండా ఎగువేసిన సిపియం నాయకులు


మోపాల్: సిపిఐయంల్ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో..


నవీపేట్: మేడేలో పాల్గొన్న కోస్లి లిఫ్ట్ కార్మికులు


నిజామాబాద్‌సిటీ: జెండా ఎగురవేసు తన్న ఏఐటియుసి నాయకులు


నిజామాబాద్ సిటీ: నాగరంలో సిపిఐయం ఆధ్వర్యంలో..


నిజామాబాద్ సిటీ: వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో


రెంజల్: సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో...


వర్ని : చందూర్‌లో జెండా ఎగురవేస్తున్న బీఎల్‌టీయూ నాయకులు


నిజామాబాద్ సిటీ: జెండా ఎగురవేస్తున్న కటారి రాములు



నిజామాబాద్ సిటీ: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..

కోర్సు ఫీజులో 50 శాతం రాయితీతో శిక్షణ

- సెట్విన్ కో ఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్

నవతెలంగాణ-కామారెడ్డి

సెట్విన్ క్రింద వివిధ వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నామని సెట్విన్ కో ఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసిఏ, పీజీ డీసీఏ, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, మొహందీ కోర్సులలో శిక్షణ ఇవ్వనుమ్మన్నారు. కోర్సు ఫీజులో 50 శాతం రాయితీతో పాటు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తామని ఆయన తెలిపారు. కోర్సు పూర్తి చేసిన తరువాత సెట్విన్ సంస్థ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తామని, ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. వివరాలకు 7386180456 లేదా 7989759121 ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలసినదిగా కో ఆర్డినేటర్ తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-సదాశివనగర్



నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

సదాశివనగర్ మండల అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం అతని స్వగ్రామంలో అంత్యక్రియలకు హాజరై, పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపి రాజయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ నర్సింలు, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రావు, ఎంపీపీ అనసూయ, రమేష్, ఎంపీటీసీ నర్సింలు, భాస్కర్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయగౌడ్, ఎండీ అల్తాఫ్, బాలరాజు, గ్రామస్తులు ఉన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి కార్మికులు

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్
- జిల్లా వ్యాప్తంగా మే డే వేడుకలు
- ఎర్రజెండాలు ఎగురవేసిన ఆయా కార్మిక సంఘాలు





కామారెడ్డిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జెండా ఎగురవేస్తున్న వెంకట్‌గౌడ్.. గాంధారిలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో..



దోమకొండలో సీఐటీయూ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-కామారెడ్డి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు, కర్షకులు సాధించుకున్న హక్కులను హరించి వేస్తుంది. బిజెపి ప్రభుత్వం వచ్చిన పది సంవత్సరాల్లో కార్మికుల హక్కులను ఒకటి ఒకటిగా తొలగించుతోంది. విదేశీబడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనం చేయడానికి కార్మిక చట్టాలను సవరించింది. స్వాతంత్రోద్యమ కాలంలోనే కార్మిక వర్గం తెల్లదొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి బేరసారాల హక్కును, సమ్మె హక్కును ప్రాథమిక హక్కులను నాలుగు లేబర్ కోర్స్ పేరుతో రద్దు చేసింది. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని' సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేసి మాట్లాడారు. కేంద్రం ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేయాలని చూస్తుందని, కార్మికులకు పని వారం, పని గంటల పెరుగుదలను పెంచి విదేశీ పెట్టుబడార్లకు సైతం రెడ్ కార్పొరేట్ వేస్తుందని అన్నారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక బిజెపి పార్టీని మేడే సాక్షిగా గద్దెనించాలని ప్రజలను కోరుతున్నామన్నారు.

మనదేశంలో కార్మికుల దుస్థితి పాలకవర్గాల నేతృత్వం పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పోరాటం చేయాల్సి వస్తాయా అని అనుమానం కలుగుతుందన్నారు. బిజెపి పార్టీ మళ్ళీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించి వేస్తుందని, మళ్ళీ స్వాతంత్ర్యం రాకముందు ప్రజలు పడ్డ ఆనాటి పరిస్థితి రాబోతుందని కార్మికులు ఇప్పటికైనా గమనించి కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ ఈ పది సంవత్సరాల్లో పాలనలో కార్మిక హక్కులన్నిటిని హరించివేసి భూకటపు వాగ్దానాలతో పార్లమెంటు ఎన్నికల్లో గెలవడానికి కుల మత ఘర్షణలకు తావిచ్చి కార్మికుల మధ్య అనైక్యతను చేకూర్చాలని చూస్తుందని,దీనిని కార్మికులు గమనించి ఐక్య పోరాటాలకు మేడే సాక్షిగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ తో పాటు సుదర్శన్, ప్రభాకర్, రాజు, బాలనర్సు, భాస్కర్, సాయి రేడ్డి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

లింగంపేట్ : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక బీసీ హాస్టల్ వద్ద పార్టీ నాయకులు ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకురాలు రాజారాం సావిత్రి మాట్లాడుతూ కార్మికులు కష్టపడి తమ హక్కుల సాధన కోసం పనికి తగ్గ వేతనం అందించాలని పోరాటం చేసిన రోజన్నారు. వారి పోరాటంతో కార్మికులకు అనేక హక్కులు, చట్టాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు భాస్కర్, లక్ష్మి, గోపాల్, పద్మ, అనుష, జ్యోతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలో మే డే ఉత్సవాలు

గాంధారి : గాంధారి మండల కేంద్రంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ(ఎం), సిఐటియు నాయకులు పాల్గొని కార్మికుల జెండా ఎగరవేసి అమరులైన కార్మికులకుర జోహార్లు అర్పించారు. పార్టీ ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతిరాం నాయక్ గాంధారి మండల నాయకులు కమ్మరి సాయిలు హమాలి సంఘం నాయకులు సరాబ్ కిషన్ రావు గిరిజన సంఘం జిల్లా నాయకులు ప్రకాష్ నాయక్ కార్మిక సంఘం మధు సఫాయి సంఘం నాయకులు దాకయ్య బి సాయిలు లలిత సంజీవులు భూపతి నరసింహులు భూమయ్య సాయవ్వ ఆశవా గంగామణి పవిత్ర సాయవ్వ తదితరులు పాల్గొని మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఘనంగా మే డే వేడుకలు

దోమకొండ : దోమకొండ మండల కేంద్రం లోని గాంధీ చౌరస్తా వద్ద సీఐటీయూ నాయకులు నాగారపు ఎల్లయ్య, అంబారిపేట గ్రామం లో సీఐటీయూ నాయకులు పిడుగు నర్సింలు ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు నాగారపు ఎల్లయ్య, పిడుగు నర్సింలు మాట్లాడుతు దేశం లో కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు సుధాకర్, శ్రీను, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఎర్రజెండా

నసురుల్లాబాద్ : బాన్సువాడ పట్టణంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బీర్కూర్, నసురుల్లాబాద్, నెమ్లి గ్రామాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఖలిల్ మాట్లాడుతూ మే డేకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. కార్మికులకు సరిపడే విధంగా జీతాలు ఇవ్వాలని, 8 గంటలే పని కల్పించాలని, పని ప్రదేశాల్లో కార్మికులకు ప్రమాదాలు జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించి తగిన న్యాయం చేసి కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు ఎర్రజెండా ఎల్లప్పుడూ తోడు ఉంటుందని పిలుపునిచ్చారు. బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి , ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.



బాన్సువాడలో మాట్లాడుతున్న ఖలీల్

ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యమొద్దు

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి



శిక్షణనిస్తున్న అధికారి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మద్నూర్

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తప్పవు అని, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగడానికి ఎన్నికల సిబ్బంది నిబద్ధత తో పనిచేయాలని జుక్కల్ (ఎస్సీ) అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాలలో ఉండాల్సిన బాధ్యతలు విధులు పట్ల అలసత్వంతో ఉండకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా నిబద్ధతతో సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే అని సూచించారు. ఈవీఎం యంత్రాలలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వస్తే టెక్నికల్ సిబ్బంది ద్వారా సరిచేస్తం అని అన్నారు. ఈ శిక్షణ తరగతులను మద్నూర్, నిజాంసాగర్, పిట్లం తహసిల్దార్‌లు ఎం డి ముజీబ్, భిక్షపతి, వేణు అలాగే మద్నూర్ నయబ్ తహసిల్దార్ భరత్, ఎలక్షన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ విజయ్, గిర్దావర్ లు శంకర్, రవీంద్ర నాథ్, పర్యవేక్షించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

గాలి అనిల్ కుమార్‌ను గెలిపించండి : మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్



మాట్లాడుతున్న జాజాల సురేందర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చినటువంటి హామీలు అమలులో పూర్తిగా విఫలమైందని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆరోపించారు. మండలంలోని కంచిమల్, కొండాపూర్, మంభోజిపేట, భవానిపేట్, జల్దిపల్లి, రాంపూర్ గిరిజన తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చినటువంటి హామీలు ఇప్పటికే నెరవేర్చలేదన్నారు. హామీల అమల్లో పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేసింది లేదన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల్లో ఇవ్వని హామీలను అమలు చేసిందన్నారు. దేశంలో ఎక్కలేని సంక్షేమ పథకాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. తమ విలువైన ఓటును టిఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ యన వెంట పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, రాజశేఖర్‌రెడ్డి, బోయిన సాయిలు రవీందర్, సురేందర్, కిషన్, సత్యనారాయణ, ముదాం సాయిలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

కార్మిక చట్టాలను రద్దు చేస్తున్న బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-కామారెడ్డి

'దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి కొనసాగిస్తుంది. కార్మిక వర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడులుగా కుదించి కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే కుట్రను చేస్తుంది. కార్మిక చట్టాలను రద్దు చేస్తున్న బీజేపీకి ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలని' సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు ప్రకాష్ అన్నారు. కామరెడ్డి కేంద్రంలో సి పి ఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేక ప్రభుత్వ పరిశ్ర మలను ప్రైవేటు పరం చేశాడన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు జే సురేష్, కార్మిక నాయకులు నారాయణ, రమేష్, సాయిలు పాల్గొన్నారు.

కనీస వేతన అమల్లో వివక్ష

నవతెలంగాణ-కామారెడ్డి

బహుజన కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు చేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని బీఎల్‌టీయూ నాయకులు విమర్శించారు. జిల్లా కేంద్రంలోని బిఎల్ టీయూ కార్యాలయం ఎదుట మే డే జెండాను బిఎల్ టీయూ రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ మొదటి కార్మికోద్యమ నిర్మాత నారాయణ మేగాజీ లోకాండే పోరాట స్ఫూర్తిని నీల్ లాల్ ఐక్యతా దినోత్సవంగా భారతీయ కార్మిక వర్గం జరపాలని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, గంగా మణి, లక్ష్మి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, కామారెడ్డి జిల్లా నాయకులు, కుమ్మరి రవి,చంద్ర మౌళి,రాజాశేఖర్ తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-కామారెడ్డి

ఏఐటియుసి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో ఆర్టీసీ కొత్త బస్టాండ్ , సివిల్ సప్లై అమాలీలు, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం ఎదుట మే డే సందర్భంగా జండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ నాయకులు వి. ఎల్. నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి రాజు, సిపిఐ జిల్లా నాయకులు జి మల్లేష్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకట్ గౌడ్, సివిల్ సప్లై హమాలీ నాయకులు కృష్ణ, బాజీ, భీమ్, శ్రీనివాస్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు ఎండి రఫిక్, సునీత, మమత, లక్ష్మి, పాజియా , మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు ఎం లక్ష్మణ్, ఏ రాజు, ఆర్ లక్ష్మణ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్తు అందేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా విద్యుత్ అధికారి రమేష్ బాబు



సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న అధికారి రమేశ్‌బాబు

నవతెలంగాణ-లింగంపేట్

విద్యుత్‌లో అంతరాయం జరగకుండా నిరంతర విద్యుత్ అందేల చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యుత్ అధికారి రమేష్ బాబు అన్నారు. బుధవారం పోతాయిపల్లి 33/11 సబ్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతున్నదా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, 24 గంటలు స్థానికంగా అందుబాటులో ఉండాలని సంబంధిత విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఆదేశించారు. శెట్‌పల్లి, సంగారెడ్డి సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి ఫీడర్లలో 200 ఇంటర్మీడియట్ పోల్‌లను ఏర్పాటుచేసి అంతరాయలు లేకుండా 11కేవీ విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్న సిబ్బందిని అభినందించారు. అంతేకాకుండా మూడు 11కేవీ లైన్ ఏబిసిచులను ఏర్పాటు చేసి సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వేరొక ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చూడలన్నారు. వేసవి నేపథ్యంలో ఎల్లప్పుడూ విద్యుత్ లైన్లను తనిఖీలు చేస్తూ మరమ్మతులు చేపట్టాలని అంతరాయలు లేకుండా చూడాలని సిబ్బందిని సిబ్బందికి సూచించారు. ఈ యన వెంట ఎల్లారెడ్డి డివిజనల్ ఇంజనీర్ గణేష్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ తిరుపతిరెడ్డి, సంబంధిత ఏఈలు సాయినాథ్, హరీష్, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-నిజాంసాగర్

నిజంసాగర్ మండలంలోని బంజెపల్లి గ్రామానికి చెందిన దేవాల లక్ష్మి (22) అని యువతి సోమవారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిందని ఎస్సై సుధాకర్ బుధవారం తెలిపారు. కుటుంబీకులు చుట్టుపక్కల, బంధువుల, స్నేహితుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ కనిపించలేదని ఆమె తల్లి సత్తెమ్మ ఫిర్యాదు నిమిత్తం కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

సురేశ్ షెట్కార్ గెలిస్తే మరింత అభివృద్ధి

- అగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాల్ రాజ్
- సురేశ్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావు



జుక్కల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు



లింగంపేట్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-జుక్కల్/మద్నూర్/రామారెడ్డి/లింగంపేట్

'కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ గెలిస్తే జుక్కల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది. కావున జుక్కల్ నియోజకవర్గం నుంచి హస్తం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని' అగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, జుక్కల్ ఎమ్మెల్య తోట లక్ష్మికాంత్‌రావు కోరారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జుక్కల్, మద్నూర్ మండల కేంద్రాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్‌తో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావ్ మాట్లాడుతూ హన్మంత్ షిండే పదిహేనేళ్ల జుక్కల్‌ను, బి. బి. పాటిల్ పదేళ్ల నుండి జహీరాబాద్ ను దోచుకొని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్‌లో అవినీతి అసమర్థుడు అయిన హన్మంత్ షిండేను ఏ విధంగా బుద్ధి చెప్పి ఓడించారో అదేవిధంగా ఇప్పుడు బి. బి పాటిల్ ఓడించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. సురేష్ షేట్కార్ ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, సంగారెడ్డి నుండి జుక్కల్ నియోజకవర్గం వరకు నాలుగు లైన్ల రోడ్డు సురేష్ షెట్కార్ తీసుకొచ్చినట్టు గుర్తుచేవారు. మళ్ళీ ఆయనను గెలిపిస్తే మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందుకే ప్రజలు ఆలోచించి విజ్ఞతతో సరైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన సురేష్ షెట్కార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉపాధి పని వద్ద కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

రామారెడ్డి : మండలంలోని పోసానిపేట గ్రామ పరిసర ప్రాంతంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రచారం చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ సురేష్ షట్కర్ ను గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గిరి రెడ్డి మహేందర్ రెడ్డి, కోరారు. కార్యక్రమంలో పల్ల నిశాంత్, పోచయ్య, నర్సింలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దేవుని పేరుతో రాజకీయాలు తిప్పికొట్టాలి : జడ్పీటీసీ

లింగంపేట్ : బిజెపి పార్టీ దేవుని పేరుతో రాజకీయం చేస్తుందని మండల జెడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం మండలంలోని కోమటిపల్లి, పోతాయిపల్లి, కేశవపట గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి పనులు జరిగే ప్రదేశాలకు వెళ్లి కూలీలతో వారు మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రాజయ్య సర్పంచులు రాంరెడ్డి, రాజయ్య రాజశేఖర్‌రెడ్డి, అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



రామారెడ్డిలో ఉపాధి పనిప్రదేశంలో..



నాగిరెడ్డిపేట మండలంలో ఇంటింటి ప్రచారంలో నాయకులు

జోరుగా కాంగ్రెస్‌పార్టీ ప్రచారం

నాగిరెడ్డిపేట్ : మండలంలోని జలాల్పూర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్‌పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ చంద్రారెడ్డి, వాసురెడ్డి, గంగారెడ్డి, దివిటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని గురువారం దోమకొండలో ప్రచారం ప్రారంభించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ తెలిపారు. దోమకొండ మండల కేంద్రంలోని బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రామస్వామిగౌడ్, నర్సారెడ్డి, నల్లపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-సిరికొండ



మండలంలోని తూంపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన రాజవ్వ అనే వృద్ధురాలి అంత్యక్రియల కోసం వారి కుటుంబానికి ఏశాల మహేందర్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి ళ్ల కోసం పుస్తె మట్టెలు వితరణ చేశాడు. పేద వారు ఎవరు మరణించిన ఆర్థిక సహాయం అందజేస్తాడు. ఇలా సేవ కార్యక్రమాలు చేస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తూ, గ్రామస్థుల మన్ననలు పొందుతున్నాడు.

బస్సు ఢీ కొని ఒకరు మృతి

నవతెలంగాణ-నందిపేట్



మండలంలోని మాయాపూర్ గ్రామానికి చెందిన మేకల సాయన్న(48) అనే వ్యక్తి బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై రాహుల్ వివరాల ప్రకారం... బుధవారం ఉపాధి పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నారు. ఆర్మూర్ డిపోకు చెందిన బస్సు బాద్గుణ నుంచి నందిపేట్‌వైపు వెళుతున్న క్రమంలో అతివేగంగా రావడంతో అదుపుతప్పి సాయన్నను ఢీకొట్టింది. దీంతో సాయన్న తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అశ్రద్ధగా వేగంగా బస్సును నడిపి ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-వర్ని

మేడే సందర్భంగా మండలంలోని కూనిపూర్ గ్రామంలో పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు ప్రజల ప్రాణాల రక్షణకు వారి ప్రాణాలు పణంగా పెడుతున్నారని అన్నారు. కార్మికులకు ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవలసిన అవసరం ఉందన్నారు. మేడేను పురస్కరించుకొని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ శశికళ కాంతారావు, మాజీ ఉపసర్పంచ్ రాంచందర్ రెడ్డి, అరుణ్ రెడ్డి, గోపూరి అనిల్, నారా గౌడ్, గిరి సాయిలు, లక్ష్మణ్, శంకర్, బాలు, పెద్ద రాములు, బసవయ్య హనుమాండ్లు, వెంకటి, చందు, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



కార్మికులను సన్మానిస్తున్న జీజీ ఫౌండేషన్ అధ్యక్షులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జి జి ఫౌండేషన్ కార్యాలయంలో జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం 10 మంది కార్మికులకు శాలువాతో సన్మానించి మెమోంటో ప్రదానంచేసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల పాత్ర అత్యంత గొప్పదని, కార్మికులు లేనిది ఏపని కూడా సజావుగా జరుగదని అన్నారు. కార్మికులను గౌరవిస్తూ ప్రోత్సహిస్తూ ఎల్లపుడూ వారిని ఆదుకోనే ప్రయత్నంలో మనమందరం ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డిజే దయానంద్ జి జి ఫౌండేషన్ ప్రతినిధులు బెల్దారి శ్రీనివాస్, డిజె వికాస్, బాలు, శ్రీనివాస్, కైలాస్, వినోద్, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే పిఒలకు, ఏపీవోలకు శిక్షణ తరగతులను మండలంలోని చేపూర్ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల యందు నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో డీఏఓ శ్రీకాంత్, తహసిల్దార్ గజానన్, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధె రాజేశ్వర్ మరణం తీరనిలోటు

ఎంపీపీ బుద్దే సావిత్రి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అభ్యర్థులు



ఎంపీపిని పరామర్శిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త సీనియర్ రాజకీయ నాయకులు బుద్ధె రాజేశ్వర్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ బుధవారం సాలూరలోని ఎంపీపీ బుద్దే సావిత్రి ఇంటికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో పార్టీలకు అతీతంగా కలుపుకొని పోయే తత్వమున్న బుద్ధె రాజేశ్వర్ ఆకస్మిక మరణం తమను కలిచివేసిందని అన్నారు. రాజకీయాల్లో ఉన్న పరిచయాలతో ఆయన చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు నిరంతరం గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ వంతు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సతీమణి ఆయేష ఫాతిమా, గిర్దావర్ గంగారెడ్డి, రవి కిరణ్, ఏఎంసీ మాజీ చైర్మన్ వీఆర్ దేశాయి, సాలుర షకీల్, ఉపాధ్యాయనేత ఇల్తెపు శంకర్, బిజెపి నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింహా రెడ్డి తదితరులు ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కేసులు నమోదు

నవతెలంగాణ బాల్కొండ

మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై శంఖర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడిపిన చట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు.

మేడే స్ఫూర్తితో

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

- సీపీఐ(ఎం) పిలుపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు జెండాను ఎగరవేసి మాట్లాడారు. కార్మిక వర్గం కష్టజీవులు నియంతృత్వ విధానాలు బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా 8 గంటల పని దినాలకోసం అమెరికాలోని చికాగో నగరంలో పోరాడి హక్కులను సాధించుకుందన్నారు. నేటి పాలకవర్గం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం, భద్రతను కల్పించడం, ఉపాధి అవకాశాలను పెంచడం చేయకుండా కార్మిక చట్టాలను మార్చి తిరిగి 12 గంటల పనిని అమలు జరపాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ధరలను అదుపు చేయకపోవడంతో కార్మికుల వేతనాలు సరిపోక పేదరికంలోకి నెట్టి వేయబడుతున్నారని అన్నారు. అసంతృప్తితో పోరాడే కార్మికులపైన దాడులు చేస్తూ నిర్బంధాలకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్మిక వర్గం మధ్య ప్రజల మధ్య మతవైశ్యమ్యాలను పెంచి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం, కష్టజీవులు కుల, మత, ప్రాంతీయ భేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని అప్పుడే చికాగో కార్మికుల త్యాగాలను నిలబెట్టిన వారవుతారని తెలిపారు. కార్యక్రమంలో. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, నగర కమిటీ సభ్యులు కటారి రాములు, నరసయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్ప లింగం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్, కృష్ణ, అనిల్, మోహన్ పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడింది

- జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున ముత్యాల సునీల్‌కుమార్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక లోటును పూడుస్తూ క్రమ శిక్షణతో వ్యవహరిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్, కోనసముందర్ గ్రామాలలో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డితో కలిసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లో ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసామని, అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.5 వందలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు. పార్లమెంట్లో నిజామాబాద్ గళం బలం వినిపించడానికి నియోజకవర్గం అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్ రెడ్డిని పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

రూ.40వేల ఆదాయం వచ్చేలా ప్రణాళికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజుకు కనీస వేతనం రూ.400 వచ్చే విధంగా చూస్తామన్నారు. తద్వారా సంవత్సరానికి రూ.40వేల ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని తెలిపారు అలాగే ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల సహాయం అందే విధంగా నారీ న్యాయ్ పేరుతో కాంగ్రెస్ గ్యారంటీ ఉందన్నారు. అలాగే రూ.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సునీల్ రెడ్డి ఉంటారని, ప్రభుత్వ పథకాలను అమలు చేసే బాధ్యత ఆయన పైనే ఉందని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికైనా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకుంటే సునీల్ రెడ్డిని సంప్రదించాలని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గల్ఫ్ కార్మికుల పట్ల ఉదారంగా వ్యవహరించి గల్ఫ్ లో చనిపోయిన కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు.బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీని ఓడగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. అలాగే దేశంలో నియంతల వ్యవహరిస్తున్న బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంకేట రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల:ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతు తెలిపి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యా సునీల్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఏర్గట్ల, గుమ్మిర్యాల్, దోంచంద, తాళ్ళ రాంపూర్ గ్రామాల్లో ఉపాధి పనులవద్దకు వెళ్లి బుధవారం ఎంపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఐదు సంవత్సరాల్లోపు అన్ని హామీలు అమలయ్యేలా చూస్తామని అన్నారు. ఉపాధిహామీ కూలీలకు పని దినాలు పెంచడంతో పాటు, రోజు వారీ కూలిని కూడా పెంచుతామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెం గంగాప్రసాద్, డెలిగేట్ గడ్డం జీవన్,కిసాన్ ఖేత్ మండలాధ్యక్షులు ముస్కు మోహన్,నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :పట్టణంలోని కుమ్మరి సంఘంలో బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుమ్మరి కులస్థులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి రానున్న పార్లమెంట్ ఎలెక్షన్లో కాంగ్రెస్ పార్టీకి, తాటిపత్రి జీవన్ రెడ్డి ఓటువేసి గెలిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్లు పండిత్ పవన్, సంజయ్ సింగ్ బబ్లూ, పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గొర్త దేవేందర్, కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి, ఫాయిమ్ భాయ్, అల్లకొండ హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న జీఎం, ఏజీఎం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ప్రతిభను కనబరిచారు. నిజామాబాద్ జోన్లో మొత్తం 34 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 10/10 జీపీఏ కుమారి శివాని సొంతం చేసుకుంది. 9.8 జిపిఏలో ఏడుగురు విద్యార్థులు 9.7 జిపిఏలో నలుగురు, 9.5 జీపిఏలో ఐదుగురు, 9.3లో ఇద్దరు విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల తెలంగాణ రాష్ట్ర జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం శివాజీ అభినందించారు. మొదటి సంవత్సరంలో ఇంతటి అద్భుతమైన ప్రతిభను కనపరిచి 100శాతం ఉత్తీర్ణత శాతాన్ని ఇచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకుమారి, ఏడి సందీప్, సిఓ నరేష్, జెడ్‌సిఓ ఆజీమా కల్పనలకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల శ్రీకాంత్(32) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. కోరుట్లకు చెందిన శ్రీరాముల శ్రీకాంత్ తన బైకుపై గత నెల 28న పనిపై ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి సాయంత్రం సమయంలో ఇంటికి వెళ్తున్నాడు. ఆ సమయంలో కమ్మర్ పల్లి మండల కేంద్ర శివారులో అగ్రికల్చర్ చెక్ పోస్ట్ దగ్గర ఎదురుగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి నుండి వస్తున్న ఆటో శ్రీకాంత్ బైకు కు ఢీకొనడంతో శ్రీకాంత్ రోడ్డుపై పడి తలకు కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స పొందినా పరిస్థితి విషమించి మంగళవారం సాయంత్రం చనిపోయాడని తెలిపారు. మృతుడి అన్న బుధవారం ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హామీలను అమలు చేయని ప్రభుత్వం అవసరమా?

- ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- మోతే, అక్లూర్ గ్రామాల్లో ప్రచారం

నవతెలంగాణ-బోధన్ /కమ్మర్‌పల్లి



బోధన్: మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

తాము అధికారంలోకి రాగానే ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అలాంటి ప్రభుత్వం మనకు అవసరమా అని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని రమాకాంత్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని, వాటిని తలుచుకుని ఇప్పుడు జనం బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఐదు నెలలైనా ఇచ్చిన హామీలను సరిగా అమలు చేయడం లేదన్నారు. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అతి తక్కువ ఓట్లతో ఓడిపోయారని, కానీ అది ఓటమి కాదని అన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గతంలోనే మంత్రిగా పనిచేసిన బోధన్‌కు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని అన్నారు. రైతులను ఆదుకున్న ఘనత మాజీ సీఎం కేసీఆర్ దేనని అన్నారు. నేడు రైతులు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. తాను బాన్సువాడ ఎమ్మెల్యేగా, ఆర్మూర్ ఎమ్మెల్యేగా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉందని ఎంపీగా గెలిస్తే బోధన్ నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేశారు. గరీబోళ్లని పట్టించుకోని వ్యక్తి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అని అన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో కవిత ఓటమికి సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి కారణమని వారు బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు మద్దతు తెలిపారని అన్నారు. సమావేశంలో నాయకులు ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్, గిర్దావర్ గంగారెడ్డి, వీఆర్ దేశాయ్, రవికిరణ్, ఆయేషా ఫాతిమా, రజాక్, రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి :రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజేపీలు హామీల అమలులో విఫలమయ్యాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన 5నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు కష్టాలు, కన్నీళ్ళే మిగిలాయని, హామీల అమలు కోసం మీ పక్షాన నిలబడి ప్రశ్నించే బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డిని గెలిపించాలని కోరారు. బుధవారం వేల్పూర్ మండలం మోతే, అక్లూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అనేక అలవి కానీ హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిందన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు కష్టాలు కన్నీళ్లు మిగిలాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 100 రోజుల గడువు దాటిందని, 148 రోజులు అయినా ఎందుకు హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికల సమయంలోనే ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్, ఎన్నికలు అయిపోయాక పట్టించుకోదని అన్నారు. మాది ప్రజాపాలన, మార్పు కోసం అంటూనే కరెంట్ కోతల్లో, తాగు, సాగు నీరు అందించడంలో కాలిపోతున్న మోటార్లతో అనేక అంశాలలో కాంగ్రెస్ మార్పులు తీసుకొచ్చింది అని ఎద్దేవా చేశారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలా? ప్రజలు, మహిళలు, యువత ఆలోచించాలని కోరారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని కోరారు. అప్పుడే ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్న భయం వారికి కలుగుతదని ఎమ్మెల్యే అన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడ్డ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి ఏనాడు ఇక్కడ ప్రాంత ప్రజల మంచి చెడుకు రాలేదన్నారు. గత పార్లమెంటు ఎన్నికల సమయంలో 5 రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని మాటిచ్చిన అరవింద్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి పసుపు బోర్డు తేవడంలో విఫలమయ్యారన్నారు. అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలో ఆలోచన చేయాలని కోరారు. ఇప్పుడేమో పసుపు బోర్డు సాధించానని చెబుతున్న అరవింద్, పసుపు బోర్డు సాధిస్తే ఆఫీస్ ఎక్కడ? చూపిస్తావా.. అని ప్రశ్నించారు. పసుపు పంట భారీగా సాగు తగ్గడం వల్లనే ధర ఈసారి పెరిగిందని, ఇందులో బీజేపీ ఘనకార్యం ఏమి లేదన్నారు. అరవింద్ ఎంపీగా ఉన్న 5 ఏండ్లలో అభివృద్ధి పనులకు ఏ గ్రామానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ 40 ఏండ్లుగా రాజకీయ జీవితంలో 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ప్రజల మధ్యనే ఉన్నాడని, ఎప్పుడు ఎవరికి ఏం అవసరం వచ్చిన ముందుంటారన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేగా చేసిన అనుభవం కూడా ఉందన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి లేకుంటే ప్రజలు తిరస్కరిస్తారు అనే భయం వారిలో కలగాలన్నారు. మీ ఓటును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డికి వేసి, నాకు తోడుగా ఆయనను ఇవ్వండని కోరారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి :కారు గుర్తు కు ఓటు వేసి నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాలని మండలంలోని గణ్యాతాండలో బుధవారం గడప గడపకు ప్రచారం చేశారు. ఎంపిపి కుంచాల విమల రాజు, జిల్లా నాయకులు చింతం మహేష్, అప్పాల అరుణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్లు ప్రారంభం



బస్‌సెల్టర్‌ను ప్రారంభించిన దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తహసీల్దార్ కార్యాలయం చౌరస్తా, వీరన్న గుట్ట అంబేద్కర్ చౌరస్తాల వద్ద నిజామాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన రెండు మినీ బస్టాండ్లను గవర్నర్ లక్ష్మి బుధవారం ప్రారంభించారు. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తన తండ్రి రాఘవులు జ్ఞాపకార్థం సూర్యా భగవాన్ సహకారాలతో వీటిని పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు. దీంతోపాటు సూర్య ఆరోగ్య సంస్థ ద్వారా బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చారని ఆమె అన్నారు. కార్యక్రమం లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు, స్థానిక నాయకులు మోబిన్ ఖాన్, నాగభూషణం రెడ్డి, జి సాయిరెడ్డి, ధనుంజయ్, సాయిబాబా గౌడ్, హైమద్ చౌదరి, కృష్ణ, సత్తిబాబు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా గాండ్ల సాయిలు


అధ్యక్షునిగా సాయిలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కిసాన్ మోర్చా అధ్యక్షునిగా పోసానిపేట్ గ్రామానికి చెందిన గాండ్ల సాయిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రెండవసారి కిషన్ మోర్చా అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



కార్మిక పండుగ రోజూ

ఇటుక బట్టీల్లో బానిస బతుకులు

- మే డే రోజు సైతం మండుటెండలో పిల్లలతో కలిసి పనిచేసిన కార్మికులు
- ప్రమాదంలో కార్మికులు, పిల్లలు
- పట్టించుకోని యంత్రాంగం

నవతెలంగాణ-నవీపేట్

ప్రపంచ కార్మికుల పండగ మేడే రోజు సైతం ఇటుక బట్టిలలో కార్మికులు బానిసలుగా మండే ఎండలో పిల్లలతో కలిసి పని చేస్తున్నారు. మండలంలోని యంచ శివారు ఇటుక బట్టిలో కార్మికులు మండే ఎండలో చిన్న పిల్లలతో కలిసి పని చేస్తున్నారు. ఒకవైపు ఇటుక బట్టి కాలుస్తున్న నిప్పు తీవ్రత మరోవైపు ఎండలో సైతం ప్రమాదకరంగా కార్మికులు పనిచేస్తూ చెట్ల నీడలోనే సేద తీరుతున్నారు. కనీసం ఉండేందుకు సరియైన నివాసాలు లేకపోవడం అలాగే నీటి కోసం ఉన్న బోరు మోటారు తీగలు ఇష్టారాజ్యంగా ప్రమాదకరంగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో కార్మికులు జీవిస్తున్నారు.

ప్రస్తుత తట్టుకోలేని ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యాజమాన్యంతో కార్మికులకు సౌకర్యాలు కల్పించి ప్రాణాలను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

జాగ్రత్తలు పాటిస్తూ పనిచేయాలి

- ఎస్ఈ ఆర్ రవిందర్
- విద్యుత్ భద్రత వారోత్సవాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భద్రత వారోత్సవాలు మే 1 నుండి 7 వరకు జిల్లాలో విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఎస్ఈ ఆర్. రవిందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి బి.అశోక్, సిజిఎం వరంగల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరితో భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన బాగు గురించి మనం ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సంస్థలు భద్రతను పాటిస్తూ పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ సీఎండి పంపించిన సందేశాన్ని వినిపించారు. లైన్లపై పని చేసేటప్పుడు లైన్ క్లియర్ తీసుకున్నారా.. ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేశారా.. ఫీజులు తీశారా.. సిచ్చు సరిగ్గా ఓపెన్ చేశారా.. ఎర్తింగు చేయబడిందా.. ఇవన్నీ చూసుకొని పని చేయాల్సిన అవసరం ఉందని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిఈ ఆపరేషన్ ఎం శ్రీనివాస్ , డిఈ టెక్నికల్ వెంకటరమణ, పట్టణ ఏ డి ఈ లు ప్రశాంత్ రెడ్డి ఆర్ చంద్రశేఖర్, వీరేశం, పట్టణ ఏఈలు నాగ శర్వాణి, నగేష్, గంగా శేఖర్, శ్రీవిద్య, అన్నయ్య, అసరుద్దీన్, ప్రణయ్ నిజామాబాద్ పట్టణ సబ్ డివిజన్ స్టాఫ్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

ఉత్తమ ఫలితాల సాధించిన వారికి

కాకతీయ కాలేజీలో ఫీజు రాయితీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కాకతీయ కాలేజీలో అడ్మిషన్ పొందే వారికి ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్టు కాకతీయ విద్యాసంస్థల చైర్పర్సన్ సిహెచ్. విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విద్యాసంస్థ ప్రారంభించి 35 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలోని విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

10వ తరగతిలో ఉత్తీర్ణులైన జిల్లా విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి కాకతీయ ఐఐటీ, నీట్ అకాడమీ లో జూనియర్ కాలేజి, మహిళ జూనియర్ కాలేజిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులకు ఫీజులో భారీ తగ్గింపు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఎంపిసి, బైపిసి, ఐఐటీ, మెడికల్ కోచింగ్‌తో కలిపి, ఎంఇసి, సిఇసి, ప్రతి గ్రూపులో కేవలం 30 మందికి మాత్రమే ఈ తగ్గింపు ప్రోత్సాహకం ముందు వచ్చిన సీటు కేటాయింపు ప్రాతిపదికన ఇవ్వనున్నట్టు తెలిపారు. 10 జీపిఏ వచ్చిన వారికి ఏ గ్రూపులోనైనా రెండు సంవత్సరాలు ఉచితం, హాస్టల్ ఫీజు మాత్రమే ఉంటుందని, 9.8 గ్రేడు వచ్చిన వారికి ఏ గ్రూపులోనైనా మొత్తం ఫీజులో 60 శాతం కోచింగ్ ఫీజులో తగ్గింపు, 9.7 గ్రేడు వచ్చిన వారికి ఏ గ్రూపులోనైనా మొత్తం ఫీజులో 50 శాతం కోచింగ్ ఫీజు తగ్గింపు, 9.0 గ్రేడు నుంచి 9.5 గ్రేడు వరకు వచ్చిన వారికి ఏ గ్రూపులోనైనా మొత్తం ఫీజులో 35 శాతం కోచింగ్ ఫీజు తగ్గింపు, 8.0 గ్రేడు నుంచి 8.9 గ్రేడు వరకు వచ్చిన వారికి ఏ గ్రూపులోనైనా మొత్తం ఫీజులో 25 శాతం కోచింగ్ ఫీజు తగ్గింపు కలదని వివరించారు. ఈ ఫీజు రాయితీలు కేవలం ప్రతి గ్రూపులో 30 మందికి మాత్రమే ఉందని, ముందుగా వచ్చిన వారికి ముందు సీటు కేటాయింపు ప్రాతిపదికన అర్హులని తెలిపారు. పూర్తి సమాచారం కోసం ఈ ఫోన్ నెంబర్ 9182029525, 177556270 లకు సంప్రదించాలని అన్నారు.

ఎన్డీసీసీబీలో డిపాజిట్లపై

7.35శాతం అధిక వడ్డీ


మెమోంటో అందజేస్తున్న చైర్మన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఎన్డీసీసీబీ) లో డిపాజిట్లపై అధిక వడ్డీ రూ. 7.35 శాతం అని ఎన్డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి అన్నారు. ఎన్డీసీసీబీలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన బ్రాంచ్ మేనేజర్లకు ప్రశంసా పత్రం మెమోంటోని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన బ్యాంకులో క్రిందటి సంవత్సరం కన్నా ఈ మార్చి నాటికి డిపాజిట్లలో పెరుగుదల, ఎన్పిఏలో తగ్గింపు ఉన్నదని అన్నారు. ఇది బ్యాంకు ఉద్యోగుల సమిష్టి కృషి వల్లనే ఇది సాధ్యమైందని వారిని ప్రశంసించారు. లైజనింగ్, మార్కెటింగ్ హబ్ రికవరీ, సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెల్ ను ఆవిష్కరించారు. తదుపరి బ్యాంకు సిఈఓ నాగభూషణం వందే మాట్లాడుతూ బ్యాంకు మార్కెట్ షేర్ పెరుగుటకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా బ్రాంచి మేనేజర్లు బ్యాంకుని అభివృద్ధి పథంలో నడవడానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్యాంకు సీనియర్ ఆఫీసర్స్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి స్కూల్‌ల్లో

100 శాతం ఫలితాలు

నవతెలంగాణ-కామారెడ్డి


సహస్ర


శ్రీ వర్షిణి

మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో కామారెడ్డిలోని వాసవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. జె.సహస్ర, కె.శ్రీ వర్షిణి 10 జీపిఎ సాధించారు. 9పై జీపిఎ గ్రేడ్లతో 8 మంది నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం అభినందించారు.

ఉత్తమ ఫలితాలు

సాధించిన జడ్పీహెచ్ఎస్


విద్యార్థులను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-పోతంగల్

పోతంగల్ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు ఆయా స్కూళ్ల హెడ్‌మాస్టర్లు తెలిపారు. పోతంగల్ జడ్పీహెచ్ఎస్‌లో అత్యధికంగా 9.5 గ్రేడ్ పాయింట్లు సాధించిన తెలుగు మీడియం విద్యార్థిని నవనీతకు, 8.8 సాధించిన విద్యార్థిని గంగమణికి పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు సాయిలు శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో కూడా బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి పాఠశాల పేరు, పోతంగల్ గ్రామం పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు నాగనాథ్‌సార్, సిఆర్‌పిలు రమేష్, హన్మంతరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు సూదం విఠల్, పాఠశాల శ్రేయోభిలాషి మండల అధ్యక్షులు సూదం వెంకటేష్, సూదం శంకర్, కోటగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు గంట్ల గంగాధర్ విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాలిఅనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే పోచారం, మాజీ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-దోమకొండ/లింగంపేట్


దోమకొండలో రోడ్ షో కు బోనాలతో హాజరైన పలువురు మహిళలు.. ప్రసంగిస్తున్న పోచారం

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో ప్రధాన విధుల గుండా రోడ్డు షో కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో అసత్యపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను, రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంలేదని, రైతు బంద్, రైతు బీమా అందించడం లేదన్నారు. నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించడం లేదన్నరు. తెలంగాణ రాష్ట్ర ము ఏర్పాటు చేసిన మాజీ సీఎం కెసిఆర్ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంద్ర మధుసూదన్ రావు, నాయకులు కుంచాల శేఖర్,శ్రీకాంత్, సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలంలోని కోమటిపల్లి పోతాయపల్లి సూరాయపల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ జైరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మాటలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నియోజకవర్గానికి అభివృద్ధి చేసి ఘనత ఆయనకే దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఈ ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, నరేష్, రాజశేఖర్‌రెడ్డి, కార్యకర్తల తదితరున్నారు.

మిట్టపల్లిలో సాఫ్ట్‌బాల్ వేసవి శిక్షణా శిబిరం

ప్రారంభించిన సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



సాఫ్టబాల్ శిక్షణ శిబిరం

జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మండలంలోని మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరాన్ని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించినట్టు ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ద్దేశించి వి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ శిక్షణ శిబిరం గురువారం నుండి ఈ నెల 31 వరకు కొనసాగుతుందన్నారు. ఈ వేసవిలో ఈ సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని శిక్షణలో మెళకువలు నేర్చుకుని జాతీయ, అంతర్జాతీయ పోటీలో రాణించేలా కృషి చేయాలన్నారు. ఫోన్లకే పరిమితం కాకుండా ఉదయం సాయంత్రం ఏదో ఒక క్రీడలో తప్పనిసరి పాల్గొనాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరానికి కోచ్‌గా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మర్కంటి గంగా మోహన్ వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గుండ వినయ్, హెచ్ అనికేత్, భుక్య అంజలి బానోత్ సంతోష్, తేజావత్ గంగాధర్, సిర్పపల్లి సాయిలు పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

- సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య
- సత్యశోధక్‌లో వేసవి క్రీడాశిబిరం ప్రారంభం

నవతెలంగాణ-సిరికొండ


క్రీడా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైన ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వనికి ఎంతో తోడ్పడుతాయని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా శిక్షణ శిబిరాల్లో భాగంగా సత్యశోధక్ పాఠశాల క్రీడా మైదానంలో బేస్ బాల్ క్రీడా శిక్షణను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో నైపుణ్యాలను నేర్చుకొని భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి శిక్షణ శిబిరాలని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ శిబిరం మే 1 నుంచి మే 31 వరకు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గంగారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయలు అనిల్, సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.